# యిర్మీయా 9వ అధ్యాయము

**1** నా జనులలో హతమైనవారినిగూర్చి నేను దివారాత్రము కన్నీరు విడుచునట్లు నా తల జలమయముగాను
నా కన్ను కన్నీళ్ల ఊటగాను ఉండునుగాక. 2 నా జనులదరు వ్యభిచారులును ద్రోహుల సమూహమునై యున్నారు.
అహహా, అరణ్యములో బాటసారుల బస నాకు దొరికిన ఎంత మేలు? నేను నా జనులను విడిచి వారియొద్ద
నుండి తొలగిపోవుదును. 3 విండ్లను త్రొక్కి వంచునట్లు అబద్ధమాడుటకై వారు తమ నాలుకను వంచుదురు;
దేశములో తమకున్న బలమును నమ్మకముగా ఉపయోగపరచరు. నన్ను ఎరుగక కీడువెంట కీడు చేయుచు
ప్రవర్తించుచున్నారు; ఇదే యెహోవా వాక్కు. 4 మీలో ప్రతివాడును తన పొరుగువాని విషయమై జాగ్రత్తగా
నుండవలెను; ఏ సహోదరునినైనను నమ్మకుడి, నిజముగా ప్రతి సహోదరుడును తంత్రగొట్టయి తన సహోదరుని
కొంపముంచును; ప్రతి పొరుగువాడును కొండెములు చెప్పుటకై తిరుగులాడుచున్నాడు. 5 సత్యము పలుకక
ప్రతివాడును తన పొరుగువానిని వంచించును, అబద్ధము లాడుట తమ నాలుకలకు అభ్యాసము చేసియున్నారు,
ఎదుటివాని తప్పులు పట్టవలెనని ప్రయాసపడుదురు. 6 నీ నివాస స్థలము కాపట్యము మధ్యనే యున్నది, వారు
కపటులై నన్ను తెలిసికొననొల్లకున్నారు; ఇదే యెహోవా వాక్కు. 7 కావున సైన్యములకధిపతియగు యెహోవా
ఈలాగు సెలవిచ్చుచున్నాడు– ఆలకింపుము, వారిని చొక్కము చేయునట్లుగా నేను వారిని కరగించుచున్నాను, నా
జనులను బట్టి నేను మరేమి చేయుదును? 8 వారి నాలుక ఘాతుక బాణము, అది కాపట్యము పలుకుచున్నది;
ఒకడు మనస్సులో వంచనాభిప్రాయముంచుకొని, నోట తన పొరుగువానితో సమాధానముగా మాటలాడును. 9
నేను ఈ సంగతులను తెలిసికొని వారిని శిక్షింపకపోదునా? ఇట్టి జనులకు నేను ప్రతిదండన చేయకుందునా?
ఇదే యెహోవా వాక్కు. 10 పర్వతముల విషయమై రోదనమును అంగలార్పును చేయుదును; అరణ్యములోని
మేతస్థలములనుబట్టి విలాపము చేయుదును; అవి పాడాయెను. సంచారము చేయువాడెవడును లేడు, పశువుల
అరుపులు వినబడవు, ఆకాశ పక్షులును జంతువులును పారిపోయియున్నవి, అవి తొలగిపోయి యున్నవి. 11
యెరూషలేమును పాడుదిబ్బలుగాను నక్కలకు చోటుగాను నేను చేయుచున్నాను, యూదాపట్టణములను నివాసిలేని
పాడుస్థలముగా చేయుచున్నాను. 12 ఈ సంగతిని గ్రహింపగల జ్ఞానియెవడు? దానిని వాడు తెలియ జేయునట్లు
యెహోవా నోటి మాట ఎవనికి వచ్చెను? ఎవడును సంచరింపకుండ ఆ దేవము ఎడారివలె ఏల కాలిపోయి
పాడాయెను? 13 అందుకు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు– వారు నా మాట వినకయు దాని
ననుసరింపకయు, నేను వారికి నియమించిన నా ధర్మశాస్త్రమును విసర్జించి 14 తమ హృదయ మూర్ఖత చొప్పున
జరిగించుటకై తమ పితరులు తమకు నేర్పినట్లు బయలు దేవతలను అనుసరించుచున్నారు గనుకనే వారి దేశము
పాడైపోయెను. 15 సైన్యములకధిపతియు ఇశ్రాయేలు దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – నేను
ఈ ప్రజలకు చేదుకూరలు తినిపింతును, విషజలము త్రాగింతును. 16 తామైనను తమ పితరులైనను ఎరుగని
జనములలోనికి వారిని చెదరగొట్టుదును, వారిని నిర్మూలము చేయువరకు వారి వెంబడి ఖడ్గమును పంపుదును. 17
సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – ఆలోచింపుడి, రోదనము చేయు స్త్రీలను
కనుగొనుడి వారిని పిలువనంపుడి, తెలివిగల స్త్రీలను కనుగొనుడి వారిని పిలువనంపుడి, 18 మన కన్నులు

కన్నీళ్లు విడుచునట్లుగాను మన కనురెప్పలనుండి నీళ్లు ఒలుకునట్లుగాను వారు త్వరపడి మనకు రోదనధ్వని
చేయవలెను. 19 మనము వలసబోతిమే సిగ్గునొందితిమే, వారు మన నివాసములను పడగొట్టగా మనము దేశము
విడువవలసివచ్చెనే అని సీయోనులో రోదనధ్వని వినబడుచున్నది.। స్త్రీలారా, యెహోవా మాట వినుడి– మీరు 20
చెవియొగ్గి ఆయన నోటిమాట ఆలకించుడి, మీ కుమార్తెలకు రోదనము చేయనేర్పుడి, ఒకరినొకరు అంగలార్పు
విద్య నేర్పుడి. 21 వీధులలో పసిపిల్లలు లేకుండను, రాజమార్గములలో యౌవనులు లేకుండను, వారిని నాశనము
చేయుటకై మరణము మన కిటికీలను ఎక్కుచున్నది, మన నగరులలో ప్రవేశించుచున్నది. 22 యెహోవా వాక్కు
ఇదే– నీవీమాట చెప్పుము– చేలమీద పెంటపడునట్లు పంట కోయువాని వెనుక పిడికిళ్లు పడునట్లు ఎవడును
సమకూర్చుకుండ మనుష్యుల శవములు పడును, వాటిని కూర్చువాడెవడును లేకపోవును. 23 యెహోవా ఈలాగు
సెలవిచ్చుచున్నాడు– జ్ఞాని తన జ్ఞానమునుబట్టియు శూరుడు తన శౌర్యమునుబట్టియు అతిశయింపకూడదు,
ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. 24 అతిశయించువాడు దేనినిబట్టి
అతిశయింపవలెననగా, భూమిమీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని
గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను; అట్టివాటిలో నేనానందించువాడనని యెహోవా
సెలవిచ్చుచున్నాడు. 25 అన్య జనులందరును సున్నతి పొందనివారు గనుక, ఇశ్రాయేలీయులందరు హృదయ
సంబంధమైన సున్నతినొందినవారు కారు గనుక, రాబోవు దినములలో సున్నతిపొందియు సున్నతిలేని వారివలెనుండు
26 ఐగుప్తీయులను యూదావారిని ఎదోమీయులను అమ్మోనీయులను మోయాబీయులను గడ్డపు ప్రక్కలను
కత్తిరించుకొను అరణ్యనివాసులైన వారినందరిని నేను శిక్షించెదను, ఇదే యెహోవా వాక్కు.

# Jeremiah 9

1 Oh that my head were waters, and mine eyes a fountain of tears, that I might weep day and night for the slain of the daughter of my people!

2 Oh that I had in the wilderness a lodging place of wayfaring men; that I might leave my people, and go from them! for they be all adulterers, an assembly of treacherous men.

3 And they bend their tongues like their bow for lies: but they are not valiant for the truth upon the earth; for they proceed from evil to evil, and they know not me, saith the LORD.

4 Take ye heed every one of his neighbour, and trust ye not in any brother: for every brother will utterly supplant, and every neighbour will walk with slanders.

5 And they will deceive every one his neighbour, and will not speak the truth: they have taught their tongue to speak lies, and weary themselves to commit iniquity.

6 Thine habitation is in the midst of deceit; through deceit they refuse to know me, saith the LORD.

7 Therefore thus saith the LORD of hosts, Behold, I will melt them, and try them; for how shall I do for the daughter of my people?

8 Their tongue is as an arrow shot out; it speaketh deceit: one speaketh peaceably to his neighbour with his mouth, but in heart he layeth his wait.

9 Shall I not visit them for these things? saith the LORD: shall not my soul be avenged on such a nation as this?

10 For the mountains will I take up a weeping and wailing, and for the habitations of the wilderness a lamentation, because they are burned up, so that none can pass through them; neither can men hear the voice of the cattle; both the fowl of the heavens and the beast are fled; they are gone.

11 And I will make Jerusalem heaps, and a den of dragons; and I will make the cities of Judah desolate, without an inhabitant.

12 Who is the wise man, that may understand this? and who is he to whom the mouth of the LORD hath spoken, that he may declare it, for what the land perisheth and is burned up like a wilderness, that none passeth through?

13 And the LORD saith, Because they have forsaken my law which I set before them, and have not obeyed my voice, neither walked therein;

14 But have walked after the imagination of their own heart, and after Baalim, which their fathers taught them:

15 Therefore thus saith the LORD of hosts, the God of Israel; Behold, I will feed them, even this people, with wormwood, and give them water of gall to drink.

16 I will scatter them also among the heathen, whom neither they nor their fathers have known: and I will send a sword after them, till I have consumed them.

17 Thus saith the LORD of hosts, Consider ye, and call for the mourning women, that they may come; and send for cunning women, that they may come:

18 And let them make haste, and take up a wailing for us, that our eyes may run down with tears, and our eyelids gush out with waters.

19 For a voice of wailing is heard out of Zion, How are we spoiled! we are greatly confounded, because we have forsaken the land, because our dwellings have cast us out.

20 Yet hear the word of the LORD, O ye women, and let your ear receive the word of his mouth, and teach your daughters wailing, and every one her neighbour lamentation.

21 For death is come up into our windows, and is entered into our palaces, to cut off the children from without, and the young men from the streets.

22 Speak, Thus saith the LORD, Even the carcases of men shall fall as dung upon the open field, and as the handful after the harvestman, and none shall gather them.

[23]Thus saith the LORD, Let not the wise man glory in his wisdom, neither let the mighty man glory in his might, let not the rich man glory in his riches:

[24]But let him that glorieth glory in this, that he understandeth and knoweth me, that I am the LORD which exercise lovingkindness, judgment, and righteousness, in the earth: for in these things I delight, saith the LORD.

[25]Behold, the days come, saith the LORD, that I will punish all them which are circumcised with the uncircumcised;

[26]Egypt, and Judah, and Edom, and the children of Ammon, and Moab, and all that are in the utmost corners, that dwell in the wilderness: for all these nations are uncircumcised, and all the house of Israel are uncircumcised in the heart.